ఆంధ్రభూమి వివిధ విజ్ఞానవేదిక

ఆదివారం 13-6-1965

కథాగాన ప్రకాశిక

(క్రిందటివారం తరువాయి)

(4)

నామము, ప్రభావము

సరస్వతి పృథ్వీతత్వమైన మూలాధారమునుండి ఊర్ధ్వ లోకములకు వ్యాపించి వివిధ రూపములు ధరించినది. శబ్దమునకు సరణశక్తి త్రివిధముగనున్నది కనుకనే పరా రూపమునుండి వైఖరీ వరకును కలుగు పరిణామ వేగమును మనసుకూడ అనుసరింపలేదు. ఇట్లు వ్యాపించుటవల్లనే సరస్వతి యను నామము సార్థకమైనది.

సృజ్-సరణే, ఇది గతియను అర్థమునందు వర్తించును. వ్యాకరణ శాస్త్రముచే "స్వ" అనునది "సర్"గామారును. పిమ్మట "అ సున్" ప్రత్యయము వలన "సరస్"గా అగును. అంతట "ఇదిత్రిలిగది"యను సర్వనామ స్త్రీలింగమునందు వత్ అనునదిచేరి "సరస్వతి" అనుశబ్దము ఏర్పడును. సరస్వతి యనగా గతి యనునది కలిగినది అనియర్థము. గతి (సరణము) సరస్వతి యొక్కరూపము. సరస్వతి నామమే ముఖ్య రూపముగా పరిణమించినది. నామము మహిమ కలదియైనది. నామమునందు పదార్థమున్నది కాని పదార్థము నందు నామమునకున్నట్లు మహిలేదు. నామమనగా

"కథాగాన కళాప్రపూర్ణ"
"పండిత హరిదాసహంస"

పాతూరి
మధుసూదనరావు

పదార్థ సూక్ష్మ స్థూల స్వరూప గుణములను స్ఫురింపచేయునది మాత్రమేగాక ఆ పదార్థమును ఆకర్షించుటయందును సమర్థమైనది. నామ స్మరణముచేలభ్యమగు శేజస్సు కలదగును. ఏ మనుష్యుడైనా ఇతరులు ఉచ్చరించునప్పుడు ఉత్తేజితుడగు శబ్దము మన శ్రోత్రాలకు ధ్వనించుటయే మనము వినుటయగుచున్నది. మిక్కిలి మెల్లగ మనసును పిల్చినప్పుడు ఆ శబ్దము ధ్వనింపకుండుటయే మనము వినలేకపోవుట. చెవిటివాని చెవియందు శ్రవణేంద్రియ యంత్రము చెడిపోవుటచే అచట శబ్దము ప్రతిధ్వనింపదు. ఆకాశం యొక్క ఆవరణమునను సరించి ప్రతిధ్వని యుండును. పదార్థమునందు శక్తి యున్నదా? నామమునందు శక్తియను విషయమున "ఓయీ పోమ్యా; ఇటురారమ్ము!" అని యుచ్చరించినపుడు అది విని సోమ్యుడను వ్యక్తి పరుగెత్తికొని వచ్చుచున్నాడు. శబ్దము వ్యక్తిని చలింపచేసినది. "మహారాజు నిన్ను గౌరవించుటకు ఆహ్వానించెను" అన్నప్పుడు ఆ శబ్దము అతనిమనస్సును ఉత్తేజితముగా నొనర్చినది. "నీకు బంధువు దూర దేశమున నున్నవాడు మరణించెనట" ఇట్టి అనిశ్చయ వాక్యముకూడ దుఃఖ హేతువగుచున్నది. ఇట్లుపరోక్షా పరోక్ష విషయాను బోధకములైన శబ్దములే సుఖదుఃఖములకు కారణములై మహా మహా న్నిరములుగానున్నవి. కనుకనే నామము కంటె మనుష్యుడధికుడై యుండునుగాని మనుష్యునకు నామమధికమై యుండుట లేదని స్పష్టమగుచున్నది. ఇట్లే సర్వజీవులును నామమునకధీనములు. అభ్యాస వశమున పశువులును నామముచే పిలుచుచో నియోగించుచో వచ్చుచు క్రియాయుక్తములగుచున్నవి.

నామములు దృశ్యములకోగాక అదృశ్యములకును నిర్దిష్టములై యున్నవి. మానవులు భూలోకమున ప్రధ్వితత్వము ప్రధానముగ దృశ్యులగుచుండుటయు, మనోరూపులై నదేవతలు తేజోలోకములకుండుటచే శాస్త్రమునే తెలియుచున్నాము. అట్లే వాయులోకములగు సత్య వైకుంఠ కైలాసలోకములందు బ్రహ్మ విష్ణు శంకరులు అధీశ్వరులుగా అచట జీవులు వాయురూపమునను నుండుటయును శాస్త్రము చెప్పుచున్నది. ఆయాలోకములయందలివారికి సంతోషి పరిశేయు విధానములకూడ శాస్త్రోక్తము.

"నామోపాస్వ" ఋగాదిస్వామము నందు బ్రహ్మ ఉపాసించుము (ఛాందోగ్యోపనిషత్ 7-1-4)

"వాగ్వావనామ్నో జ్యాయసీ" వాచముపాస్వ॥ నామమునకన్న వాక్కు శ్రేష్ఠమైనది. వాక్కును ఉపాసింపుము! (ఛాందో॥ 7-2-1)

ఇట్లనుటచే శ్రావ్యవర్ణ నాత్మక శబ్దముచే మనుష్యులను, వర్ణ నాత్మక నామ ఇవియుచే దేవతలను, పరావాగ్రూపముచే బ్రహ్మ విష్ణు మహేశ్వర ముఖ్యులను సంప్రీతులగుదురనట శాస్త్ర సమ్మతము.

"సతతం కీర్తయ తోమాం యేజనాః
పర్యుపాసతే
తేషామహం సముద్ధర్తా మృత్యు
సంసార సాగరాత్"
(గీతా 9-14)

నిరంతరముగ నన్ను గూర్చి యేజనులు గుణవర్ణనము చేయుచు ఉపాసింతురో వారిని మృత్యువను సంసారసముద్రమునుండి నేను ఉద్ధరింతును.

"అజ్ఞానాదథవా జ్ఞానాదు తమర్థోక
నామయత్
సంకీర్తితమఘం పుంసో దహేద్వేధో
యథా అనలం"
(భాగవత)

తెలిసిగాని అర్థము తెలియకయేగాని ఉత్తమమైన శుభప్రదమైన నామము మిక్కిలి కీర్తింపబడెనేని ఆ నామము ఆ పురుషుని పాపమును అగ్ని యెండున పుడుకలను దహించునట్లుదహించును. పాప రహితుని చేయునని భావము".

ఇట్లనుటచే ఎవరు పరమాత్మను సగుణముగా భావించి నామము నిత్యము జపము చేయుదురో వారియందు అన్యదోష పరిహారము జరుగుటయు అనగా లౌకిక విషయ సాంగత్యము దూరమగుటయు, మనసు పరాగ్రత చెందుటవలన మహిమ ప్రాపించుటయు సంభవించునని తెలియుచున్నది.

కర్మయనునది ఫలముతో కూడియుండును. అదిసుఖముకాని దుఃఖముకాని యగుగాక. నామస్మరణమనునది వాచికకర్మ. తదర్థ భావన మానసిక క్రియ. మరి దీనికి ఫలమనునది యుండితీరవలెనుకదా! అదిధర్మము. సూక్ష్మము స్థూలమునకు కారణము. భూమీజలతేజో వాయువులకన్న ఆకాశము. అంతకన్న తన్మాత్రాహంకారము మహదవ్యక్తములు సూక్ష్మములు, సూక్ష్మాత్మ్యత్వరము పరమాత్మ. అచ్చట నుండి క్రమముగా పురలస్థూల ప్రపంచమగుట ఒకానొక ధర్మమునను రించియే కదా. స్థూలరూపమైన మనుష్యుడు నామప్రియుడై వరదానయగుచుండగా. నామ స్మరణమున వరదాన ధర్మము పరమేశ్వరునియందే లేకుండును?

"నామస్మరణా దన్యోపాయం నహి పశ్యామో భవతరణే"

సరస్వతి క్షేత్రములయందు చూచుటయను గతి కలిగినది. అటే శ్రోత్రములయందు శ్రవణము సరస్వతి యొక్క రూపము. వాక్కునందు కలుగు సర్వ ప్రవృత్తులు సరస్వతి శక్తములే. ఎచట సరస్వతి లోపించునో అచట దుఃఖము. విఘ్నము మరణము అను అనిష్ట వృత్తులేర్పడును. శబ్దశక్తి అన్నింటి యందును అనగా దుఃఖాదుల యందును ఉన్నది! శబ్దశక్తి యెన్నడు దేని చేతను బాధింపబడదు. శబ్దశక్తి ప్రపంచ స్థితికే ఆధారము!

"ఆధారభూతా జగతస్తమేకా
విశ్వాత్మికా ధారయసీహ విశ్వం"
(మార్కండేయ పురాణం)

తల్లీ! నీ వొక్కతవే సర్వజగత్తునకు ఆధారము! నీవు విశ్వమే రూపముగా నుండి విశ్వమును ధరించుచున్నావు.

"Ether at rest is darkness. ether in motions is light".

సరస్వతి యొక్క విశ్రాంతియే చీకటి! సరస్వతి యొక్క ప్రవృత్తియే వెలుగు! అది ప్రసరణ శక్తిని గూర్చి ప్రకృతి శాస్త్ర చేత్త వాక్యము.

శబ్ద సరస్వతి పదవాక్య రూపము ధరించి కావ్యాత్మయైనది! రసాలంకార పరిశోభితయైనది! పిపీలికాది బ్రహ్మ పర్యంతము భిన్నరూపములతో శ్రవణీయయైదర్శనీయయై ప్రవచనీయయై ఆనందామృతరసప్రదాత్రియై సర్వదా భూతియై భువన విధాత్రియై కళకళలాడుచున్నది!

అక్షరము లనేకములు యోగించి ఏది యుచ్చరించుటచే పదార్థ స్ఫురణ కలిగి అన్యార్థ స్ఫురణ లేక యుండునో అది పదము! అది సామాన్యకము. ప్రయోజకము అని రెండువిధములు! ఇట్లు అనేక పదములు కలిసి ఉచ్చరించునపుడు కర్త, కర్మ, క్రియ ఆకాంక్ష యోగ్యత, ఆసత్తి యెచట కలుగునో అది వాక్యమన బడును! అది సప్రమాణముగ లేకున్నచో అందు ప్రేరణ శక్తియు నుండదు! ఆ వాక్యమునందునైతే శ్రావ్యత్వ హేతువు! శ్రోతకు తద్వాక్య శ్రవణమున అభిరుచి యుండును! ఏ వాక్యము వినిన తరువాతమఱి యొక వాక్యము వినుటకు శ్రోతకు మక్కువ యుండదో అవాక్యము 'మహావాక్యము' అనబడును. ఇవి అనేకములు ఉన్నప్పటికిని అందు ప్రశస్తములయందు శ్రుతములగుచున్నవి. అందు మహావాక్య ప్రయోజనములు మొదటి మూడు వాక్యములు.

1 సర్వం ఖల్విదం బ్రహ్మ
2 ప్రజ్ఞానం బ్రహ్మ
3 తత్త్వమసి
4 అహం బ్రహ్మాస్మి

నాలుగవ వాక్యమున శ్రోత బ్రహ్మ నిష్ఠానందానుభవుడగుటకన్న చేయు పని మఱియొకటి లేదు. మొదటిమూడు వాక్యములు తదర్థబోధకములు. సాహిత్యము లౌకికము) అంతయు మొదటి వాక్యమునకు వ్యాఖ్యాన రూపము.

శ్రేయము ఈ పదార్థము ఈ స్వభావము కలది యని వర్ణించుటకు ఆధారము ప్రమాణము. అట్టిది ఆమ్నాయము. ఆమ్నాయమునకుశిరోభాగము ఉపనిషత్తు. ఉపనిషద్విజ్ఞానము. కావ్యమున శ్రోతృప్రియముగా చొప్పించుట విధేయ పని. ఆ కావ్యము చిరస్థాయి కలది. కనుకనే

"బుద్ధిమత్వం చ కావ్యాంగ విద్యా
స్వభ్యాసకర్మ చ
వేకళోపశమచ్ఛక్తి స్త్రయ మేకత్ర
దుర్లభం"

— — — — —

మంత్రానుష్ఠాన సిద్ధస్యనేదిష్టా కవి రాజతా

(రాజశేఖరకావ్య మీ)

తాత్పర్యయజ్ఞానము కలిగియుండుటయు, కావ్యాంగ విద్యాయొక్క అభ్యాసము, ఉపనిషత్తులయందు చెప్పబడిన తాత్పర్యమును భావించుటవలన కలుగు శక్తి ఉమూడును కలిసి కవియందు ఒకేచోట యుండుట దుర్లభము. వేదమునందు చెప్పబడిన మంత్రములను యథారీతి అనుష్ఠించువానికి కవుల మందు శ్రేష్ఠత్వము కలుగుట మిక్కిలిదాపున నుండును. సారస్వతోపాసకుడుగాక. తత్వవేత్తకానియతడు కవినామ మాత్రుడేగాని అతని కావ్యమున కవిత్వము భాసించదు. ఎచటనో విద్యావేత్తయగువాడు పది పుస్తకములు చదవి బట్టీ పెట్టవచ్చును. మూడుదినాల వేత్తవిద్యాధినందవచ్చును! కాని అతనియందు ప్రతిభయనునది కలుగదు. ప్రతిభయనునది కొన్నిరోట్లమానవుల జీవితములను, కొన్ని కోట సంవత్సరముల చరిత్రలను సమన్వయించుకుని ఒక్క మాటలో శ్రోతృప్రియముగను నిస్సంశయముగను నవనవోన్మేషముగ లోధి పగలళకియే ప్రతిభ. అది కలిగినవాడు ప్రతిభాశాలి. పదివేల మందికి ఉపాధ్యాయుడు కావచ్చునుగాని. పదివేలమందిలో ఒక ప్రతిభాశాలి యుండుట దుర్లభము!

"ప్రాక్తనాద్యతన సంస్కార పరి
పాక ప్రౌఢా
ప్రతిభా కాచిదేవ కవిశక్తి!"
(వక్రోక్తి జీవితము)

ఎన్నడో జరిగిపోయిన కాలమునందును! ఇపుడు జరుగుచున్న కాలమునందును జరుగుచు అనేకవిధ కర్మలకు కారణమైన సూక్ష్మ సంస్కారములు యొక్క సారమును గుర్తించుటయందు పటుత్వము కలిగినది ప్రతిభ. అది కవిశక్తి. అది అనేకమందిలో ఒకచోటనే యుండును. ప్రతిభావంతు హృదయమునందు ప్రపంచ వస్తువ్యక్తరహస్యములన్నియు ప్రతిభాసించును. ప్రతిభా పూర్ణుడు చతుర్ముఖుడు. ఆయనయందు శబ్దశక్తి వేదరూపమున ప్రతిభాసించినది. శబ్దశక్తియే బ్రహ్మకు ఉపాధియైనది. కనుకనే అతడు లోకశబ్దవాచ్యుడును. సరస్వతి పతియును అయ్యెను. వేదరూపమగు శబ్దము బ్రహ్మ ముఖమునుండియే ప్రసరించి బ్రహ్మముఖ నివాసినిగా పురాణ కవి వర్ణితయగు సరస్వతి నామము ధరించినది. ఇది ధ్వన్యాత్మకమైన కథనది.—

రూపత్రయము

సరస్వతి, ప్రాకృతికము, వార్ణికము గీతికము అను మూడు రూపములతో విశ్వమంతయు వ్యాపించియున్నది. సూర్యచంద్రాది గ్రహములయందును తారల గమనమును శేతోరూపమునుండి శీతోష్ణ మయూఖములద్వారా భూమిని దడిచుచున్నది. అపుడు సరస్వతి ప్రాణశక్తి భూమియందు కూడా నే అపాంతరాళ నుండి ప్రాణములో యోగించి శబ్దకాణపరారూపమై పశ్యంతియై మధ్యమయై ఊర్ధ్వభాగమగు అంతరిక్షమునందు మేఘధ్వని రూపముగాను, సముద్రతరంగములయందు ఝుంకార రూపముగను పర్వత గుహాలయందు ప్రతిధ్వని రూపముగను వృక్షాదులయందు మర్మరరూపముగను, పశుపక్ష్యాదులయందు సుఖదుఃఖ హేతు ద్యోతక స్వనములరూపముగను ఇట్లు కీచక రంధ్రాదులయందు, నదులయందు, క్రిమికీటాదులయందు, వ్యక్తావ్యక్త రూపములతో బహువిధములుగా నుండు శబ్దశక్తియే ప్రాకృతిక శబ్దశక్తియనబడును.

వార్ణికశక్తి యనునది వేదము, శిక్షావ్యాకరణ ఛందోనిరుక్త జ్యోతిష కల్పములనబడు షడంగములు, మన యాజ్ఞవల్క్య గౌతమాది ప్రణీత స్మృతులు, సంహితలు పురాణములు, ఉపపురాణములు కావ్యములు, మొదలగు సర్వ వ్యవహారము యందును వెలిరీ రూపముగా నున్నది. గీతికాశక్తి సామవేదోత్పన్నమై దేవ మనుష్యగంధర్వ కిన్నరకింపురుష సిద్ధసాధ్య ప్రియమై పశుపక్షి ముఖ్య ప్రాణులవిషయమున ఆకర్షణ హేతువై ఉపధీ తరుంతాగుల్మాదులయెడ అభివృద్ధికరమై శరీర ధాతువులందు ప్రాణశక్తి ద్యోతకమై భూదస్సులను ఆశయించి అభిన్నముగా నున్నది.

వీణామృదంగాది కనులయందు గీతికాశబ్ద శక్తి కృత్రిమ రూపమున, బహుజనప్రాశ్యమైనది.

నామవేద స్వరూపము

వేదాది యందును వేదాంతమును ప్రతిపాదించునదియు ప్రణవమునందు సర్వఫల ప్రధానశక్తి యున్నట్లు బ్రహ్మయందు, బ్రహ్మ బోధవలన ఋషులు గమనించిరి. ఉపాసించి బ్రహ్మత్వమును పొందిరి. ప్రణవము సర్వదేవస్థానీయము. అది పరమాత్మకు ప్రతీకరూపము. అది ఏకాక్షర నామము. సర్వధర్మాశ్రయము. ఒక నామమునే ఒకవ్యక్తి సంతోషించునట్లు ప్రణవస్మరణము కార్య కారణాత్మక విరాట్స్వరూపమే సంతోషించును. కనుకనే

ఓమితి బ్రహ్మ ఓమితీదగ్ం సర్వం (తైత్తిరీయోపనిషత్) ఓం అనునది బ్రహ్మ ఓం అనునది ఈసర్వప్రపంచము.

"యశ్చంద సామృషభో విశ్వరూపః" (తైత్తిరీయోపనిషత్) ఏది వేదములయందు శ్రేష్ఠమైనదో అటి ప్రణవమే విశ్వస్వరూపము.

"తజ్జపస్తదర్థ భావనం" (యోగసూత్రము 1-28)

ప్రణవమును జపించుటయు ప్రణవము యొక్క అర్థమును భావించుటయు యోగఫలము నొసగును

"ఓమిత్యేకాక్షరం బ్రహ్మవ్యాహరన్
మామనుస్మరన్
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి
పరమాం గతిం
(గీతా)

'ఓం' అను ఒకే అక్షర రూపము కలిగిన బ్రహ్మమును ఉచ్చరించుచు నన్ను స్మరించుచు దేహమును విడిచి చనిన

(మిగతా 4వ పేజీలో)

శాపగ్రస్తుడు రఘుపతి

సంవత్సరంలో పన్నెండోవంతు పని చేసినందుకు ప్రత్యేకంగా వచ్చిన పది కాగితాన్ని మడచి జేబులో వేసుకొని మరి బయటికి వచ్చాడు రఘుపతి గుడ్డపిలిక-డర్ఫీ-కర్ చీఫ్ తీసి ముఖంలో చెమట తుడుచుకున్నాడు ఇవాళ జీతం వచ్చింది రాత్రికి డబ్బుతో తన దగ్గరఉంచుకోగలడు కాని రేపీపాటికి టీనీకు తాగాలన్నా సుబ్బన్న దగ్గర అకౌంటు పెట్టాల్సిందే

అంటే రఘుపతి పిచ్చివాడనా, రూపాయి కాగితాన్నిచుట్టి సిగరెట్టుగా కాల్చేసాడేమోననీ ఊహించుకుంటే-ఇహ సాహసాలు ఆఊహించుకునే వాడు పిచ్చివాడన్న మాటే లేకపోతే (పదివేలు) నయాపైసలతో అంతపెద్ద యింటికి (ఇలు చిన్నదే-కాని జనసంఖ్య ఎక్కువ) ఎలా నడపగలడు పావం?

మూడు సంవత్సరాలు దాటినా యమదూతల్ని బెదిరించి తరిమివేసే తల్లిదండ్రులూ డజనులో మూడింటికంటు బిడ్డలూ- తన జీతమనే నౌకపైన కూర్చోబెట్టి నెలరోజులు అనే సముద్రాన్ని దాటించటప్పటికీ-అబ్బబ్బ!

కథానిక

తన పాణం తోకకు వస్తుంది అప్పటికి ఇందిర పాపం చాలా ఓపికతో ఉంటుంది భర్త యొక్క కష్టసుఖాలలో భాగం పంచుకొంటుంది

ఆలోచిస్తూ ఆలోచిస్తూ నడుస్తున్న రఘుపతి తన్ను వెనకటుతూ వస్తున్న కారును గమనించలేదు వారన్ ఇర్విన్ అరిరిపడి తొలగుకున్నాడు. దుడుకు అతనికి కన్పించిన పోస్టాఫీసు-"పైజులాండ్లు కొనండి" అనే బోరు అతణ్ని అయస్కాంతంలా ఆకర్షించింది తెగించి నడుముబిగించి- అందులో అడుగుపెటాడు ఇక అతడు ఆలోచిస్తూ యాంత్రికుడు మార్కుకోలేడు

తమయింటిలోని అందరి పేరిటా తలొకపైజులాండు-అన్నీ కలిసి ఎనిమిది కొనేశాడు-ఐదు రూపాయలిచ్చి. పోస్టాఫీసు నుంచి బయటపడాడు రఘుపతి ప్రతిరోజూ తనజీవితం రోజున అప్పుడూ తన ఇంటిముందుకూర్చొని నిలవడం, అనేకులు ఉత్తేజితులై తిట్టగి వెళ్ళటం-మామూలుగా జరుగుతున్నది. అయితే ఈరోజు ఉదయం ఆఫీసుకు బయలు దేరుతూ, "మావాకు క్యాంపు వెళ్ళారు: ఇంకా వాలైజులు రాలేదు" అని ఆగంతకుడితో నొక్కి చెప్పినది ఇందిరతో చెప్పివెళ్ళాడు అందువల్ల తను ఇవాళ అప్పు వాళ్ళ ముందు కైదీలా నిలబడవ నివలవ రం ఉండదు తాత్కాలికంగా వాళ్ళ బాధనుండి తప్పి చుకున్నాడు రఘుపతి

వాకిట్లో నిల్చొని భర్తకోసం రీక్షిస్తుంది ఇందిర వెళుతూ పేపరుడి ఇంత ఆలస్యం? ఆఫీసులో ఎక్కువపనా? అటూ పరామర్శించింది

"అబ్బే లేదు" అటూ పైలునుంచి బహుమతిపత్రాలను తీశాడు.

"తపదు మనఅదృష్టం కలసివస్తే ఎవరిపేరుకైనా తప్పకుండా ఒకటిపడుతుంది" అటూ నేవాటిని ఇందిరచేతులో పెట్టాడు. తీసుకెళ్ళి ఆమూరలో ఉంచు అన్నాడు

ఇందిరకు దెయ్యపుకళ ఎక్కువ. ఆ పత్రాలను ముందు పూజా గదిలోనికి తీసికెళ్ళింది వెంకటేశ్వరుని పటం ముందుపెట్టి అయిదుసిమిషాలు ప్రార్థన చేసి ఆతర్వాతనా వాటిని తీసికెళ్ళి ఆమూరలో దాచలేదు

దుస్తులు మార్చుకుంటున్న రఘుపతి ఇందిర అమాయకత్వాన్ని మూడనమ్మకాల్ని తలచుకొని చిన్నగా నవ్వాడు "ఇందూ అయినా ప్రతిదానికి దేవుడ్ని వెనకనుకు వస్తావేమిటి?" గమ్మత్తుకు అడిగాడు.

"అవునండీ దేవుడే లేకపోతే మనకు పరీక్షిస్తుంది" అనింది పిలలు జబ్బు పడినా పరీక్షలువచ్చినా దేవుడికిమొక్కుకోవడం అనిరికమండేషన్ను అర్థయించడం ఇందిరకు మొదట్నుంచీ అలవాటు!

ఆరాత్రి రఘుపతిఇల్లు కళకళలాడిపోయింది. అందరూ అలుపులేని సంతోషంలో మునిగిపోయి తేలిపోయారు కాడా తికమక పడారు. ఆరోజే పదివేల రూపాయాల పైజులకట్ట తమకు వచ్చినంత సంబరాన్ని పెలిబుచ్చారు

.... తనపేరులో కొన్ని పత్రాలకే గనక పైజు పడితే, తన చేతికి అతుక్కుపోయిన ఈ "సాలిగూడు" వాచిని విదిలించి ఒక ఖరీదైనదాన్ని కొనేయడం మొదటిపని అనుకున్నాడు రఘుపతి. ఆఫీసులో అప్పుడు తన్ను పిరాయుడు ఎగతాళి చేయలేదు .. తనుధీమాగా తలవంచి వీరుడుగా తన సీటులో కూర్చొనేవ్యు .అతని హృదయం ఈ ఆలోచనతో ఆనంద ప్రపుల్లితమై పిల్లలం దరబ్బరు బెలూన్‌లాగా ఉపాలోకంలో తేలిపోయింది

ఇంక ఇందిర సరేసరి! తనకుగాని పైజులపడితే. చిరకాలంగా తాను వాంఛిస్తున్న ఆ పైలాన్ చీరను కొని పెట్టమని అడగాలి. అది అడగటంకాదు ఆజ్ఞాపించడమే. ఇహ అప్పుడు రఘుపతి తప్పకుండా కొనిపెటవలసిందే. ఇందిర గుండె సంతృప్తితోనిండిపోర్లిపోయింది.

మూరెళ్లు దాటినంతమాత్రాన రఘుపతి, నాన్నకూ, అమ్మకూ కోరికలు ఉండనే ఉండవనీ. ఆలోచనలుకావనీ అనుకోగలమా? తమ ఇరువురి పేరులో తప్పకుండా ఒకరికి పైజు పడుతుందని వారు "ఎక్స్‌పెక్ట్" చేశారు. అబ్బ! పడుకొండలవానిదర్శనంఎవ్వాళ్లకెన్నాళ్ళకు కలగబోతున్నది. అని ఉచ్చిళ్ళారు "పైజురావాలి. తిరుపతికి వెళ్ళాలి. ఆతరాతనే మన పరళోక యాత్ర"అని ఇక్కడ బ్రతికి ఉన్నటు.

పదమూడేండ్ల గోపి ఎనిమిది చదువుతున్నాడు. తన కాన్‌మేట్స్ అంతా సైకిలుపై నడుస్తుంటారు. తనొక్కడే ఇంతదూరం నడచి వెళ్ళేవాడు. యిక పైన తనకు అదృష్టం ఉండదు తన పేరుకు పైజు పడంగానేమూడొందలు చేసే ఒక మాంచి సైకిల్ కొని ఇమ్మని నాన్నను అడిగేసేయాలి అనుకున్నాడు తను ఊహించుకున్న సైకిలు పైన కూర్చుని గాలికి రాత్రికి తమ ఊరంతా పదిసార్లు చుట్టాడు. స్కూలుదగ్గరికి రెండుసార్లు వెళ్ళివచ్చాడు. సైకిలు పైనుంచేదోవలో కనిపించిన తమక్లాసు టీచరుకు మర్యాదగా సెల్యూట్ పెట్టాడు.

సురేష్‌కు పదకొండేళ్లు. ఆరు చదువుతున్నాడు. అన్ని పాఠాలు బాగా బుర్రకెక్కుతాయి....అదేమో ఆహిందీ మాత్రం ఒకపట్టాన తన ఒంటికి పరిపడటంలేదు. క్లాసులో మిగతా పిలలయితే తమ తమ రేడియోల్లో వచ్చే పాఠాలు విని ఇంచక్కా హిందీ నేర్చేసుకుంటారు. క్లాసులో మేస్టారు ప్రశ్న వేసేవేయకముందే జవాబు చెప్పేస్తారు....తనకూ ఇక మంచికాలం రాబోతున్నది. తనకు పైజువస్తే ఒక రేడియో తెమ్మని నాన్నను అడగొచ్చు.... తియ్యని ఆలోచనల్లో పడినాడు సురేష్.

ఏడేళ్ళ వయసికి పెద్దపెద్ద ఆలోచనలు రాకపోయినా చిన్నచిన్నవి రావడానికి వీలుంది. మూడో తరగతి చదువుకొంటున్నది. తమ మేస్టారుకు పిల్లలందరూ ఏవేవో తీసుకొచ్చిఇస్తారు. కొందరు బెల్లం ముద్దలు తెస్తే, కొందరు చింతపండు, కొందరు మునగకాయలుతెస్తే కొందరు కందిపప్పు"— వంటివి తెచ్చి ఇస్తుంటారు. అందరు ప్రతిఫలంగా అతను అందర్నీ చల్లని చూపులు చూస్తాడు తన్ను తప్పిస్తే. కాని ఎంత బాగాచదివినా తప్పులు పడతాడు పిల్లలమధ్య హేళన చేస్తాడు, తను ఏమీతెచ్చివ్వడుగనుక!.... తనకు పైజులాగానే ఒక సంచి నిండుకు ఏదైనా తీసుకెళ్ళి తమ మేస్టారు అనే దేవుడిముందు గుమ్మరించి ప్రసన్నం చేసుకోవాలి....అనుకుంది నళిని.

ఇహపోతే మిగిలింది విజయ. నాలుగేళ్ళు కావస్తున్నా ఇంకా చంటిబిడ్డలాగా పడవటమేకాని చలాకీగాఉండదు అందరూ తమ తమ ఆలోచనలతో తీరికలేక చస్తుంటే ఇంటిలో ఎక్కడోఒక మూలకూర్చొని కడుపునిండుగా పండ్లు కుంటున్న విజిని ఓదార్చటానికిగాని, ఎత్తుకోవటానికిగాని ఎవరికీ బుద్ధిపుట్టలేదు. ఇంకా చెప్పాలంటే వెళ్ళి పిపుమీద వాలుగు దెబ్బలు అంటిస్తామని పించింది.

చివరికి ఇందిర వెళ్ళి విజిని ఎత్తుకొంది. ఏమైనా కన్నకడుపుగదా!

ఆరాత్రికి ఆ ఇంటిలో కలలుగనని వారు పాపాత్ములు.

రోజురోజు రఘుపతి ఇంటిలోని కోలాహలం క్రమక్రమంగా తగ్గిపోతూ వచ్చింది. చివరికి, కొంతకాలం జరిగేటప్పటికి పైజుల కాండ్లను గూర్చి పూర్తిగా మరిచేపోయారు.

అప్పుడు వచ్చింది ఎవరికీ తెలియకుండా 'ఆరోజు.'

పిపుమీద రాకెట్టు బాదినంతపనైతే "అమ్మబాబోయ్" అంటూ పైలుపంచి తను పైలుకు లాగాడు రఘుపతి. అప్పటికి తన దేవత ప్రత్యక్షమైనట్టు రామారావును మనస్సులో అభ్యర్థించుకున్నాడు. అతడు నవ్వుతుంటే తనకు ఒళ్ళు మండిపోయింది.

"ఏమిటోయ్ నీ కోలాహలం? మధ్యపాప పాడుచేసావు" అని విసుకున్నాడు

"ఓరి దద్దమ్మా, ఈ పేపరులోకి కాస్త చూడరా" అన్నాడు రావు కిందికి కొట్టితే పైకి ఎగిరే రబ్బరు బంతిలా ఉడికి వస్తున్న ఉత్సాహంతో.

అయిష్టంగానే పేపరులోకి చూశాడు రఘుపతి. బహుమతిపొందిన పత్రాల నెంబర్లు అందులో ఉన్నాయ్. చటుక్కున పైలు మూసేసి టేబులోంచి డైరీ తీశాడు ఒక్కొక్కటి చదివి పేపరులో వెదుకలాడ సాగాడు

అతడిముఖం ఉన్నట్టుండి గుమ్మడి పువ్వులా వికసించటం చూచిన రావు రావు "ఏమిందిరా?" అన్నాడు

నవ్వుతూనే "విజిపేరుతో కొన్ని పత్రానికి పదివేల బహుమతి పడిందిరా" అన్నాడు. అమాంతం ఆకాశంలోకి ఎగిరిపోయి భూమ్యాకర్షణ శక్తి ఉండటంవల్ల కిందపడ్డాడు రావు. ఆ పైజు తనకే పడినట్టు ఆనైజం తనకే ముట్టినట్టు సంతృప్తిపొందాడు

ఇటువంటిఅవకాశం ఇక దొరకదని గాలోలు మరొక్కసారి తన పాత కవి సంతా తీర్చుకుంటూ రఘుపతి వీపుమీద బలంకొద్దీ చేయిచుకున్నాడు.

"నీ అదృష్టం వందిందిరా మీ విజయ అదృష్టజాతకురాలురా" అని పొగిడాడు.

"అవునురా. నా విజి అదృష్టవంతురాలని నాకెప్పుడో తెలుసు" అంటూ కొలినాస్ నవ్వులపాలకి ఫొటోలోపలించలోతున్నవాడిలా పండ్లికిలించాడు.

"ఏమిరా, రఘూ, మాకు ఒకరోజు ఏదో చిన్న దిన్నరవ్వా టిపార్టీయన్నా ఏర్పాటుచేస్తావా?" రావు వసివిల్లివాడిలా కొసిలాడు.

"ఓస్ దానికేముంది రా. ప్రైకం ముడుతూనే ఒక పెద్ద విందే ఏర్పాటు చేసేస్తాను" అని రఘుపతి అనువయిందాడు.

ఆఫీసులో అందరికీ రఘుపతికి పైజు పడిన సంగతి చిటికెలో తెలిసిపోయింది. అందరూ అతనికి కంగ్రాట్యులేషన్స్ తెల్పుకున్నారు.

"ఇన్ని పైజు కాండ్లు కొన్నవాడివి కొన్ని అయినా ఒరిస్సా లాటరీటిక్కెట్లు కొనకపోయావా? కొని ఉంటే నీ అదృష్టంపండి ఈ పాటికి లక్షాధికారి అయిండేవాడివి" శ్రుతిమించి పొగిడాడు సైపిస్టు అప్పలాలు.

మేనేజరు సంగమేశం కూడా రఘుపతికి కంగ్రాట్యులేషన్స్ చెప్పాడు

ఆరోజు మధ్యాహ్నానంచి సెలవు. ఇప్పించటంతోపాటు రెండొందలు చేబదులుగా ఇచ్చాడు సంగమేశం. సంతోషంతో ఉక్కిరిబిక్కిరిఅయిపోతూ, రఘుపతి సరాసరి బజారుకు బయలుదేరాడు. ఒక క్లాత్‌స్టోరుకువెళ్ళి ఇందిరకు ఒక పైలాన్ చీర కొని పాక్ చేయించాడు ఇంకా పిల్లలకు గుడ్డలూ, స్వీట్సు అవీ తీసి పొట్లం కట్టించాడు. ఆ యెండలో అక్కడ్నించి ఇంటికి నడచిపోవాలంటే రఘుపతికి కష్టమని పించింది.

ఒక టాక్సీ మాట్లాడుకున్నాడు టాక్సీ అతని ఇంటివైపుపోగింది. దానికంటే వేగంగా ఇలుచేరుకోవాలని ఉవ్విళ్ళూరాడు రఘుపతి. ఆతనికి పరిపరివిధాల ఆలోచనలు వస్తున్నవి. వెళుతూనే అసలు విషయాన్ని తక్షణమే ఇందిరతో చెప్పకూడదు. కొంతసేపు ఆవిడతో తమాషా చేయాలి అనుకున్నాడు.

టాక్సీ ఇంటిముందు ఆగింది. రఘుపతి సైకిల్ చంకనపెట్టుకొని ఇంటిలోకి ప్రవేశించాడు.

వేళకాని వేళలో భర్త ఊడిపడటం చూచి ఏమైందో అని ఇందిర మొదట గాబరాపడినా, ఆయన చేతుల్లోని సైకిల్ చూచి శాంత సమాధానపడుకుంది.

"ఏమండి విషయం?" ప్రశ్నించింది ఇందిర.

"అబ్బే ఏంలేదు ఇందూ తలనొప్పిగా ఉంటే ఆఫీసుకు సెలవుపెట్టి వచ్చాను. అంతే" అన్నాడు.

ఇందు నమ్మలేదు.

"ఏమండోయ్, మీరు నాతో అబద్ధం ఆడుతున్నారు. తలనొప్పి ఏమిటి? చేతిలో పొట్లాలు ఏమిటి? అసలు విషయం చెప్పరేం" బ్రతిమాలుకుంది.

రఘుపతి ఒక చిరునవ్వు నవ్వాడు. సైకిల్ ఇందిర చేతిలో పెట్టాడు. "అంతా అతర్యాతచెబుతాగాని నువ్వు ముందు వెళ్ళి ఆ పత్రాలను తీసుకు రమ్మని" అన్నాడు. ఎరుట ఎంగిలి కాదుకుంటూ నిల్చున్న విజి అతనికి అదృష్ట దేవతగా కన్పించింది రెండు

(మిగతా 4వ పేజీలో)

విశ్రాంతరాళ విహారంలో నలుగురికి నాలుగు పనులు

ఇతర గ్రహాలకు వెళ్ళి రావడానికి కొత్తరకమైన రోదసీనౌకలు కావాలి అని రోదసీలో కొన్ని నెలలపాటు, కొన్ని సంవత్సరాలపాటు కూడా వుండవలసి వస్తుంది. అదీగాక పలువురు కూర్చుని ప్

కథాగాన ప్రకాశిక

(శివ పేజీ తరువాయి)

కాదు సంమమైన గతిని పొందును.

"ప్రకర్షేణ స్తూయతే అనే దే తి శబ్దాత్తితీతివాప్రణవః"

పరమాత్మ తీఅతరము చేత స్తుతింపబడుచున్నది. అనిగాని దీని ద్వారా స్తుతింతురు అని గానిచెప్పబడుటచే ప్రణవము అనబడు-ఇట్లుంభోజ వృత్తిలో చెప్పబడినది.

ఇట్లు మటదీ ప్రపంచమంతయు గర్భితముగానున్న పార్థిక సమిష్టిరూపమే ప్రణవము అనబడును.

ప్రణవశబ్దమైన పరమాత్మను పొందుటకు అనేకవిధములగా కర్మను ఉపాసనము జ్ఞానము, ఆమ్నాయము మొదలగువులకు బోధించుచున్నది. మానవునకు శారీరిక మానసిక వాచకశక్తి పరిమితముగా నుండుట సామాన్యము; కనుక మానవునిచే తెలియబడని విషయములను హక్కులను దేశకాలరూపముల విభిన్నత హేతువుగా అనేకములు నున్నవి. ఇటమలో ప్రణవులేరూపము మున్నవో ఎన్నియున్నవో ఏ స్వభావము కలిగినవో అన్నింటిని మానవు తెలియు లేము; అట్లే పాశ్చాత్యులకు భారతీయా చార సంప్రదాయ గృహోపకరణాదులు తెలియవు మనకును ఉత్తర ధృవమున నేదియేయున్నదో తెలియదు. ఎప్పుడు ఏ పదార్థమును తెలియునో అతడు ఆ పదార్థము యొక్క నామరూపగుణ విశేషములను చెప్పగలడు.

ఆమ్నాయముగాలను ఆమ్నాయ సనిశేషముగ చెప్పబడియుండుటనే అది శబ్ద శక్తి యొక్క సంపూర్ణస్వరూపము; కావునే వేదాధ్యయనము సక్రమముగ చేయుటయు తరచుయని "అధ్యయనం తపః" అని తితిరీయోపనిషత్సాక్ష్యమువలన తెలియగలము.

ఏ కాలమునందును నూతన విషయము బోధించుచు అనాది శ్యాశ్వతమైనదే వేదము "వాదేశము వందవతరించినది, మూఢుము లీసూతనము అనుకొన్న వస్తువు అనుభవించినవే" అనివల్కుచు వేగేశ్వరుడు ప్రపంచమున తిరుగు భాగ్యము భారతీయులకు దక్కినది. ఈ భాగ్యమును ఎవ్వరును చేజారవిడుచుట కలలోకూడ కోరరు. వేదమును నిది పంపారి మహాజలధి మథన మంథరము! తేజోగోళము కు విష్ణుపథము! విజ్ఞానగంగా ప్రవంతి! విష్ణుపాదము! పుణ్యకర్మకు భూమి! విశ్వమూర్తికి ప్రాణశక్తి! శబ్దరత్నములఖని! భారతదేశ మర్యాదకు పట్టుకొమ్మ! వర మాత్మకు సౌధము!

పదార్థస్వత్వమును త్రికాలా బాధ్యమగు లోధించుటయే శబ్దమునందు దర్శనము అక్షరమగు తర్కము యోగముకాదు. వేదము ప్రమాణముగా ప్రవర్తించు ప్రతివాక్యము ప్రమాణ వదమందుకొనును. కనుకనే పారమార్థిక విషయమును గూర్చి చెప్పునపుడు

"అచార్యోంతేవాసిన మనుశాస్తే" (తైత్తిరీయోపనిషత్) సద్గురువు తన శిష్యుని వేదము పల్కుమార్గము నను సరించి శాసించును; అని పల్కినది. ప్రమాణానుసరణము లేని స్వేచ్ఛావాదము ప్రపంచ శాంతికే భంగము కూర్చును!

యజుర్వేదము

యజుస్సులు మొదట పరమేశ్వర నిశ్వాసములైనవి. పిమ్మట మహాత్తరమైన శబ్దరాశిని అధ్యయనము చేయుట అపార్థమగుటచే అవి నాలుగు భాగములుగా వ్యాసమహర్షిచే విభజింపబడెను; కనుకనే పరాశరాత్మజునకు వేదవ్యాసుడను పేరువచ్చెను! విస్తృతభాగములకు ఋక్కు, యజుస్సుసామ అథర్వణము అనునామములు వేదోక్తముగనే యిం రూపములను ధరించి భుజించిరి! అవి విశ్వకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను! అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

తైత్తిరీయ వాజసనేయ శాఖలు కొంతవరకు ఒకటిగనే నున్నప్పటికీ కొంచెము భేదమున్నను సైద్ధాంతికమే! ఇవి నుండి మంత్రములను తుల్యమే! యుండును! బ్రాహ్మణములు ఆరణ్యకములు ఉపనిషత్తులు మంత్రములకు అర్థవివరణములు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

వాజసనేయ శుక్ల యజుర్వేద సంహితలో 1990 మంత్రములున్నవి. అన్ని అక్షరమంత్రములు. ఈ రెండింటిలో నున్న నాలుగురెట్లు మంత్రములు బ్రాహ్మణములందుకలవు. శుక్ల యజుర్వేదములో యజ్ఞక్రియలు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

ఋగ్వేదము

ఋగ్వేదమ మంత్రములు—ఛందోబద్ధమైనవి. అక్షరాపదవ్యవస్థయిండును ఇట్టి ఛందస్సులు సూక్తములను పేరున వరమేశ్వర సుతిపరముగా నుండును. ఇవి మండలములు అనుపేరున విభజింపబడిన 10 భాగములలో 1028 సూక్తములున్నవి. బ్రహ్మాండసృష్టి రహస్యములనేక సూక్తములలోనున్నవి. ఋగ్వేదమున 53 విధముల ఛందస్సులును, 295 ఋషుల నామములను 95 దేవతల యొక్క నామములను, శ్రుతులములగును! ఇందును సామాజిక, వైజ్ఞానిక ధార్మిక యాజ్ఞిక విశేషము లీవేదమున కలవు! ఋగ్వేదమునందలి నాసదీయ సూక్తము, పురుషసూక్తము అనునవి ముఖ్యముగా సకలదేవ పూజలయందు పఠింపబడును సర్వపండిత ప్రశంసితములైనవి మంత్రములు. బ్రాహ్మణములు ఆరణ్యకములనునవి యజుర్వేదమునందువలె ఋగ్వేదమునందును ఉన్నవి. బ్రాహ్మణ మనగా మంత్రము, ఉపనిషత్తులు భాగము! ఇది యజ్ఞమునందు మంత్రములను పరోగించు విధమునుస్పష్టము చేయును! ఇతిహాసకములకు నకథలు అనేకములున్నవి

ఋగ్వేదమునందు ఐతరేయ బ్రాహ్మణము అనియు కౌషీతకీ (శాంఖాయన) బ్రాహ్మణమనియునున్నవి! ఐతరేయ బ్రాహ్మణమున 40 అధ్యాయములును, 8 సంచికలును ఉన్నవి! కౌషీతకీ బ్రాహ్మణమున 30 అధ్యాయములు.

అరణ్యకములయందు అరణ్యములనివసించుచు తపస్సుచేయు ఋషిపుంగవులు బ్రహ్మవిద్యను అభ్యసించి పరమాత్మను గూర్చి చేసిన విచారములును ఉపాస్యోదయ సమాలోచనములు అనేకమున్నవి! వీటినిగూర్చి ఐతరేయారణ్యకము కౌషీతకీ క్యారణ్యకము తెలుపును! ఆశ్వలాయన సాంఖ్యాయన సూత్రములు 10 మండలములలో నున్నటు చెప్పబడును. ఐతరేయారణ్యకమునకు ఇది చెప్పబడినది! సాంఖ్యాయనము 8 అధ్యాయములు గలవి చెప్పబడినవి!

ఉపనిషత్తులు అనునవి అధ్యయనము చేయుటకు భేదములు పదహారుమంది శాఖల్యుడు (విదగ్ధుడను మూడవ పేరుగల) ఋషియును, ఇతనికి వాల్మీకి బ్రాహ్మణ్యవ్యుడను ఋషియు ప్రవర్తించినవి!

సూత్రములు అశ్వలాయన ఋషి రచించినవి 12 అధ్యాయములు

శాంఖ్యాయనుడు రచించినవి 48 అధ్యాయములు ఈ యిరువురు గృహ్య సూత్రములను పాలించి!

పాలితశాఖలు కౌషీతకీ సూత్రములు 6 కాండలు 6 పటలములు 108 కండికలు కలిగియున్నవి.

అథర్వవేదము ఉపవేదము కంటే ప్రతి తిత్తిరులు పిపాసనిర్మాణములు పాలపాలితరచనలు పదర్థోత్పత్తి నిశేషములు, వ్యాపారములు, వంపదలు కూర్మ పురాణవాక్యము ఆమ్నాయ ముగుకు పరత్వముచే అంగీకరించెను! ప్రతి వేదమునందును యజ్ఞములు, కరవములు, కర్మ ఫలములు మొదలగునవి క్రియా పరములుగాను, మరియు ఉపాస్యోపాసకశేదములు దేవతానుగ్రహ ప్రాప్తికొరకై అనుసరించదగిన నియమములు, సగుణ పరమేశ్వర దర్శన సాధనములు మొదలైనవి ఉపనిషత్తులు మరియు ప్రపంచమునకు కారణమేమి? ఉన్నము లెట్లు వచ్చెను? సత్యమైనదేమి? జ్ఞాతయెవ్వరు? గమ్యమేమి? ఈ మొదలైన జ్ఞానబోధన పరమగు మూడు రూపములున్నవి.

పైన చెప్పబడిన విషయములన్నియు మంత్ర రూపము, బ్రాహ్మణ రూపము, ఆరణ్యక రూపము అను మూడు రూపములు కలిగి వేదము బోధించుచున్నది.

యజుర్వేదము పాణినియమముగల చందస్సుగాని, ప్రగీతిసాంకల్యయస్సు ఈ రెండుమాగాక స్వరసంస్కారము కలిగి వచోరూపమైనది. శుక్ల యజుస్సు కృష్ణ యజుస్సు అని రెండువిధములు.

శుక్ల యజుస్సులో, కాణ్వ మాధ్యందిన, జాబాల బుధేయ మొదలైనవి 15 శాఖలున్నవి! శాఖాన్నామములు అధ్యయనము చేసిన ఋషి యొక్కగాని అధ్యయనము చేయబడు శ్రుతి యందలి విషయము యొక్కగాని నామము మూలముగా ఏర్పడినవి! వీటిని వాజసనేయ శాఖలని కూడ అందురు! వేదము లయందు ఋషులు నామములనవి! ఆవానిముల తరువాత ధరించినవారు కొందరు ఋషులైరి! కనుక ఋషుల యొక్క నామములను పట్టి వేదశాల నిరయము చేయు మార్గము సరియైనది కాదు! ప్రళయ ముగుసు ముందు న్న ప్రపంచమునుకూడ వేదము వర్ణించినది! "శబ్దార్థ ఆకాశ సంభూతః ఆకాశాద్వాయుః" ఈ మొదలైన సృష్టి విషయము చెప్పుటకు మానవసృష్టి అప్పటికి జరగలేదు! ఏఋషి వాటిని చెప్పగలడు! అయా ఋషులనామములతో కూడ ఋషులకు ఉపమ, లో వేదము శ్రుతిమే వారలెవేదము నధ్యయన మొర్చిరి! గురుశిష్య పరంపరగా వేదము విసుగుగ అధ్యయనము చయుట ఇప్పటికి భారతదేశమున జరుగుచునేయున్నది.

ఇందు మంత్రములు బ్రాహ్మణములను వేదశబ్దితములని అవ్వనంద వచనము! సాయిన మహర్షి మొదలగువారు సంహితలను గూడ ఆమ్నాయముగనంగీకరించిరి.

వాజసనేయ శుక్ల యజుర్వేద సంహితలో 1990 మంత్రములున్నవి! అన్ని అక్షరమంత్రములు. ఈ రెండింటి కన్న నాలుగురెట్లు మంత్రములు బ్రాహ్మణములందుకలవు! శుక్ల యజుర్వేదములో యజ్ఞక్రియలు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

తైత్తిరీయ వాజసనేయ శాఖలు కొంతవరకు ఒకటిగనే నున్నప్పటికీ కొంచెము భేదమున్నను సైద్ధాంతికమే! ఇవి నుండి మంత్రములను తుల్యమే! యుండును! బ్రాహ్మణములు ఆరణ్యకములు ఉపనిషత్తులు మంత్రములకు అర్థవివరణములు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

శాపగ్రస్తుడు రఘుపతి

(శివ పేజీ తరువాయి)

చేతులతోనూ ఆ ప్యాయంగా ఎత్తుకున్నాడు. ముద్దుపెట్టుకున్నాడు

"నా అదృష్టదేవతవు, బంగారు బొమ్మవు" అని ఏవేవో పదాలు వల్లించుచు ఆలోపల ఇందిర వచ్చింది

పత్రాలనీ ఒక్కొక్కటీతీసిచూశాడు అతనికి కాళ్ళు గాలిలాడినంది. అందులో విజి పేరుతో కొన్ని పత్రాలే లేవు! ఇంకోసారి తనిఖీచేయగా చూశాడు అక్కడా లా పడే ఉన్నయ్. విజి పేరుతో కొన్నదిలేదు!!

"అమ్మో నాకంటేముందు నీకు విషయం తెలిసిందన్నమాట నేనునిన్ను అడిపి చాలనుకోవచ్చే నన్నే పడిపోశావు సుమా" అన్నాడు రఘుపతి. అతని ధోరణి ఏమిఅర్థంకాలేదుఇందిరకు

ఏమండీ మీరు చెబుతున్నది కాస్త వివరంగా చెప్పండి" అమాయకంగా బ్రతిమాలింది

పరేగాని ఇదుగో ఇంటి విజి పేరుతో కొన్న పత్రాన్ని తీసి ఎక్కడదాచావు?" అంటూ అడ్డాడు, అటువంటి నవ్వును ఇందిరనుంచి ఎదురుచూస్తూ, కాని అవిడ నవ్వలేదు. ఏమి తోచకలేదు ఉంది. ఇందిర శిలి అయి ఉండిపోయింది.

"నేను అవిశ్వాసిని అసలు తారకకైనా లేదండి" ప్రతిధ్వని పుట్టేట్టు గట్టిగా చెప్పింది!

రఘుపతి ఏదో ఆలోచనలో పడినవాడు, వాలుకుర్చీపైన కుప్పగా కూలిపోయాడు. తనని గుండెలోడిక్కొట్టి ఇంజన్లు పనుగేతిని....

....ఒకరోజు విజికి జబ్బుచేసింది.... రతిలో-చిల్లిగవ్వకూడా లేదు....ఒక ఇంజక్షన్ వేయించడంకోసం విజి పేరుతో పత్రాన్ని అమ్మవలసిందని తానే తీసి ఒక పరిగిసవాడికి రెండు రూపాయలకు బ్రతిమాలగా అమ్మేశాడు .. ... !

"అదృష్టం పోయింది ఇందిరా" అంతకుపైన రఘుపతి మాట్లాడలేదు.

ఇందిరకు అసలు ఏమీ బోధిగా అర్థంకాలేదు. మాడిపోయిన భర్త ముఖంలోచూస్తూ బొమ్మ బొమ్మలాగా నిలబడిపోయింది!

ఇంటిలో ఎక్కడో ఒక మూలనించి విజి పడుపు రఘుపతి దీనస్థితి పరిహాస్యంలా వినిపించింది!!

దండనీతి వర్ణాశ్రమవిశేషములు వర్ణింపబడినవి!

సామవేదము

ఋగ్వేదమంత్రములును, యజుర్వేద మంత్రములు సామవేదమునందును పాటముతోనున్న ఋక్కులకు ఆర్చికలయు, యజుస్సులకు స్తోత్రములనియును సంజ్ఞలు. కొందరు ఋక్కులు గాకయున్న గీతి సాధకశబ్దములన్నియు సామములందును స్తోత్రయనునిది వరవచ్చు, వాక్యరూపములనుండును సామపాదర్థములగు యజ్ఞముల యందు ఉద్గాతలు సామము గానముచేయుదురు. గాన సంబంధమైన మంత్రములు సామ సంహితలయందుకలవు. కౌతుమ, జైమినీయ, రాణాయణీయశాఖలుమూడును గానయోగ్యమంత్రములు చెప్పునవే! కౌతుమశాఖ ఉత్తరభారతమునందును రాణాయణీయశాఖ దక్షిణ భారతమునందును ప్రసిద్ధముగనుండెను! సామవేదమున సహస్రశాఖలున్నవనుమాటయే కాని 13శాఖలే ప్రసిద్ధముగనున్నవి!

రాణాయణీయ సంహితయనునది. రాణాయణీయ, శాఖపణీయ కౌతుమ గౌతమ జైమినీయనామములతో 9 విధములు! రాణాయణీయ సంహితయందు పూర్వార్చిక, ఉత్తరార్చికయను రెండు భాగములున్నవి! పూర్వార్చికలో గ్రామగేయగానము, అరణ్యగానము అనునవియు! ఉత్తరార్చికయందు ఊహాగానము ఊహ్యగానము అనునవియుండున్నవి

ఋగ్యజుర్వేదాధ్యయన వేదములలో శబ్దోచారణమునకు ప్రాధాన్యతనిచ్చి పరిమితికలదు! సామమునకు అధికమాత్రాకాలముకూడ శబ్దములందుకలదు! రాణాయణీయ సంహితలోని మంత్రములయందు దేవతలను స్తుతించుసామమును సుందరుని, శాంత, గృహస్థాయనూతములను ప్రాతిశాఖ్యములను భిన్నములుగా నుండును! మంత్రములు సమానములే!

ఆర్చిక గ్రంథములలో, ఛందస్ఆర్చిక, ఆరణ్యాత్మిక, ఉత్తరార్చిక అను విభాగములుండును! సామ సంహితలోనిదే ఆరణ్యకము! బ్రాహ్మణములలో షడ్వింశ సామవిధాన, ఆర్షేయ, దేవతాధ్యాయ మంత్రబ్రాహ్మణములు కొన్నియున్నను, పంచవింశతి బ్రాహ్మణమను పేరుతోనున్న తాండ్య బ్రాహ్మణమే పరిపదిచెందినది! మంత్ర బ్రాహ్మణము ఛాందోగ్యోపనిషత్తు ఇవి ఇవోపనిషత్తులనబడు నవి!

సూత్రములు:- వేళ్ళలాట్యాయన ద్రాహ్యు- అనువద అనుస్తోత్రి భ్రమదు రుసవి 16ఉన్నవి!

గృహ్యసూత్రములు:- గోభిల కర్మ ప్రదీప ముఖ్యములు 4 ఉన్నవి! మిగిలినవి తాండ్య పరిశిష్టములేయనవన్నుకు

గాంధర్వ వేదము

ఇది సామవేదమునందు పలికినపవేదము సామవేదమునకు సంబంధించిన వార్థేయశాఖ నీకి మూలము! దీని యందు ధ్వన్యాత్మక శబ్దమ ఉద్భవము శబ్దోత్పత్తి వికోత్పత్తి స్వరసంయోగము. స్వరభేదములు వ్యంజకభేదములు, స్వరాల సంయోగము, స్వరాత్మకతలు గాన మూర్ఛనా నియమములు తాళ నియమములు పిత్యాయము మొదలగు అంశములు వర్ణింపబడి లక్షణముతోనున్నవని ప్రతీతి.

కథానిక

అతడొక కళాకారుడు. పేరురవీంద్ర ఇరువదియైదు వసంతములు నిండని ఆ కళారాధకుని చిత్రములను చూచిన వారు అతని గొప్ప భవిష్యత్తు నూహించే వారు.

మృణాలిని అపురూప సౌందర్యవతి. కాని అతడు పూహా సుందరిగాడు లీలా మాత్రముగా విహరించుచున్న అతని కళాపిపాసకు ఆకృతి నిచ్చిన ప్రత్యక్ష సుందరి. "మృణాలిని తన జీవితములో ప్రవేశించనిచో తన కళకు పరిపూర్ణత లభించదేదా!"యని అతడే సందేహించే వాడు. ఆమె సాన్నిధ్యములో అతని కళాప్రవాహము విరవళ్ళు తొక్కేది

మృణాలిని రవీంద్రులు దంపతులయ్యాక, తీరికగా తనువేసిన చిత్రాలు ఆమెకు చూపించాడు రవీంద్ర.

"అబ్బ! ఇంత చక్కగా చిత్రాలు గీస్తావం కోలేదండీ" ఆశ్చర్య పోతూ భర్తను అభినందించింది మృణాలిని.

"మీరు కృషిచేస్తే ఇంకాపైకి రాగలరండీ"అంటూ ఒక్కొక్కప్పుడు ప్రోత్సహించేది

భార్యప్రోత్సాహం, చిత్రలేఖనంపై అతడికుండే అభిలాష అతనికి మరింత బలాన్ని ఉత్తేజాన్ని కలిగించింది కాని పోషించుకూడామాలి ఇరభర్త బొమ్మలు గీయడంలో మునిగి పోతూంటే సమీపి చెక్కుచెదరకుండ విసుగూ, విరామం లేకుండా ఎంతో సంతోషంగా చిత్రాలు చకచకా గీచేస్తుంటాడు అతడు గీసిన ప్రతి గీతా ఒక చిత్రమే!

భర్త వైపే చూస్తున్న మృణాలిని వెంటనే అతని పరిస్థితి అవగాహన చేసుకుని నవ్వుతునేది నీరసంగా.

"ఆలే కళారాధకులకు. సామాన్యులకు ఉండేతేడా. చిత్రాల్ని జీవితాలతో పోల్చి చూచి భ్రమపడక స్థూలంగా పరిశీలించి కళయొక్క వాస్తవిక రూపాన్ని కనుగొనగల్గుతారు ఏమానవుడైనా

"విధాత' జీవించడానికి నిర్ణయించాడో అవే వాళ్ళదృష్టిలో సౌందర్యజనితాలు జీవితాల్ని గాక సౌందర్యాన్ని ఆరాధించేది చిత్రకారుడు"అనుకుంది. ఆమాటలు ఆమె, హృదయంలో అనుకున్నా అవి పదే పదే ప్రతిధ్వనించి నిండిన హృదయంలో నుండి పొంగిపొర్లాయి. మృణాలిని కళ్లు తుడుచుకుంటూ అతనికి చెప్తున్న చిత్రాలవైపే చూస్తూండేది

చిత్రలేఖనానికి ప్రాణాన్ని అర్పించే వాడు రవీంద్ర. ముందుముందు తమ ఓపెద్ద చిత్రకారుడు కావాలని అతని దృఢసంకల్పం ఆ సంకల్పంతోనే అంకితంగా కృషిచేసేవాడు. అతని దీక్ష, ఉన్నత ఆశయాలు చూస్తున్నప్పుడు మృణాలినికి ఒక్కొక్కప్పుడు ఆశ్చర్యం మరొక్కప్పుడు భయం కలుగుతుండేది రవీంద్ర ఒక్కొక్కప్పుడు బాహ్యాన్నే మర్చిపోయి కళారాధనలో మునిగి యితరులకు అర్థకాని అందరి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నప్పుడు నిజంగా భయపడేది.

ఆరోజు రవీంద్ర మిత్రుడొకడు చిత్రకళా ప్రదర్శనకు ఒక చక్కని చిత్రం గీసి యివ్వమని అడిగాడు. కాగుంటే బహుమతి వస్తుందని ఆశపెట్టాడు నెల రోజులు గడువుంది కనుక సరేనన్నాడు రవీంద్ర

మృణాలిని దగ్గరికెళ్ళి యీ విషయం చెప్పాడు. ఆమె సంతోషించింది

"ఏ చిత్రం వేసావో తెలుసా?" చిరునవ్వుతో అడిగాడు రవీంద్ర.

"ఏ- వేస్తారేమిటి?" కళ్ళు చిత్రంగా తిప్పుతూ అందామె అమాయకంగా

"ఒక దేవతను ఒక దివ్యమూర్తిని-అందర్నీ తలదన్నిన సౌందర్యరాశిని!"

"ఊహించి గీస్తారా?"

"ఊహించి! ఎదురుగానే! వుందిగా దేవత" అన్నాడు నవ్వుతూ సిగ్గుపడింది మృణాలిని. "అబ్బ! మీకన్నీ వేళాకోళాలే' అంది చిన్నబుచ్చుకుని.

"నిజం నన్నమ్ముమ్మ."

"నేను బస్సులోనో బొమ్మగీస్తే."

రవీంద్ర బస్సులో నడ్డ తెల్పాడు ప్రతిమాలాడు. లాభం లేకపోయింది" అయితే నాకు కీర్తిరావటం నీకిష్టం లేదా?" అన్నాడు కొద్దిగా కోపమిశ్రిత స్వరంతో.

మాటలలో మాధుర్యము చేతలలో సరళత్వము ఉట్టిపడే ఆ అమాయకపు యువకునికి తన జీవితాన్నే అంకితము చేసింది. అతనికీ రీతి తనకు కీర్తికాదా? అలోచించి చివరికి అంగీకరించింది. అంతే కాదు. అతని అదుకు సమర్థుడేయని ఆమెకు నమ్మక కూడా కలిగింది

రవీంద్ర హుషారుగా బొర్డుసర్దాడు. బ్రష్‌లు కడిగి రంగులు కలపాడు

"అలా కాలీమీద కూర్చోమ్మన్నా!" అన్నాడు రవీంద్ర, మనుకుగా వచ్చి వెంటనే మీద కూర్చుంది. మృణాలిని. రవీంద్ర చెప్పకుండా ఆమెనలా చూస్తూ వుండిపోయాడు తదుపాటు ఆమె సమీపంలో ఉంటే,అతనికి కావ్యాలు ప్రపంచమేలేదు. "లోకములోని అందము సంతటినీ పోగుపోసి విధాత సృష్టించాడా ఆమెను!" అని అతనిఆశ్చర్యం. అందుకే మృణాలిని నిగ్గుపడుతున్నా ఆమేమీ గమనించకుండా తదేకంగా ఆమెవైపు చూస్తూన్నాడు

టి. భూమాదేవి

రవీంద్ర. ఆ రూపాన్ని అపురూపమైన అనుభవాలను అతీతముగా వీక్షించి సృష్టికి శ్రీకార్యాలనే సంకల్పం కలిగింది అతనికి

రవీంద్ర మృణాలిని చిత్రరచనను ప్రారంభించాడు. ముందు పెన్సిల్ స్కెచ్ గీశాడు. రాత్రంతా అలానే గడచిపోయింది. అతను కూర్చున్న చోటునుంచి లేవలేదు ఆమెకు అకలి వేస్తూంది పాపం. అతనికేమో ఆహారం అక్కర్లేదు. తదేకంగా తను గీస్తున్న చిత్రంవైపే చూస్తున్నాడు.

"ఏమండీ"

మౌనం

"ఏమండీ!"

"ఊ"

"నన్ను పూర్తిగా మర్చిపోయి చిత్రాన్నే చూస్తున్నాం" చిరునవ్వుతో సమాధానంచెప్పాడురవీంద్ర" మృణా! మనం నేడు వుంటాం, రేపు మరణిస్తాం. కాని ప్రవాహంలో యీ మానవ శరీరాలు ఎన్నో మార్పులుపొంది మరుక మట్టిలో కలిసిపోతాయి . అవాడు నీ అందాన్ని ఆరాధించేవరకు? నీ పేరు కూడా కాలగర్భములో కలిసిపోతుంది. కాని ఈ నీ ప్రతిరూపముచూడు! శతాబ్దములు గడు వచ్చు. ఇదిమాత్రం చెక్కు చెదరదు ఎప్పుడు, ఎవరు దీనిని చూసినా ఈ అందమునకు తొలి రుచేస్తారు. అందుకనే బుద్ధుడ ప్రాయమైన మానవ జీవితాలకన్నా జరామరణములేని యీ కళాఖండమునే ఆరాధించడం మంచిదేమో!" అంటూతదేకంగా చిత్రరువు అతన్ని చెక్కి

సజీవ సుందరి

మృణాలిని చిత్రంవైపే చూస్తూండిపోయాడు.

రవీంద్ర అలా చిత్రాన్నిచూస్తూ ఆనందానుభూతిని పొందుతూ, ఏ వస్తువ్ని నీరసలలోనో విహరిస్తున్నాడు. ఆ వాతావరణం ధాటికి మృణాలిని తట్టుకోలేకపోయింది. మెల్లగా అతన్ని సమీపించింది "ఏమండీ! ఇవాల్టికిచాలు, రోజు నంచెసి పడుకుందాం" "వీల్లేదు. చిత్రం పూర్తయ్యేవరకు కదలకూడదు."

ఆమె మనసున్ను గాయపడింది. దుఃఖాన్నాపుకోలేక పోయింది భర్తయొక్క లేఖనానికి ఎంతో జాలిపడింది.

'ఇలా ఇంకెన్ని రోజులు? లోలోపల చాలా బాధ పడింది. కార్య దీక్షతో క్షణాలునిమిషాలు,రోజులు, వారములు దొర్లిపోయాయి రవీంద్ర ప్రవర్తనలో మార్పేమీలేదు. పూర్తిగా చిత్రం గీయడలో తన్మైపోయాడు. ఏకళాహృదయాన్నయితేఆమె ప్రే